RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
తెలుగు దిన పత్రిక




PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | సంపుటి: 11 | సంచిక : 451 | ఎడిటర్: చింతల రామకృష్ణ | గురువారం, ఆగస్టు 22, 2024 | పేజీలు: 6 | వెల: రూ.3/-

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ

# ప్రారంభించండి...

- రెండు పార్టుల్లో ప్రగతిపై రోజువారీ సమీక్ష చేయాలి...
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో మార్పులకు సూచన
- భూ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించాలి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:**
రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు... పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు... ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు,

ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి–ఆమన్‌గల్–షాద్ నగర్–చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి... సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్,

ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

## రుణమాఫీ పథకం అమలు కాని రైతు సమస్యల పరిష్కారం పై వ్యవసాయ అధికారులతో ప్రత్యేక చర్యలు

**రుణమాఫీ పై రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు వ్యవహరించాలి.**
**రుణమాఫీ పై వ్యవసాయ శాఖ అధికారులకు పోన్ సంభాషణలో మంత్రి తుమ్మల దిశా నిర్దేశం**
**కేంద్ర ,రాష్ట్ర వ్యవసాయ అనుబంధ పథకాల పై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించాలి**
**– మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట జిల్లా,ఆగస్టు 21: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులకు రుణమాఫీ పథకం అమలు కానీ సమస్య పరిష్కారానికి అధికారులు పిర్యాదులు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ అధికారులు ఏవో, ఏఈవో , హార్టికల్చరల్ ఆఫీసర్ల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు..తమ ప్రభుత్వం ఇప్పటికే మూడు దశల్లో లక్ష ,లక్షా 50 వేలు,2 లక్షల వరకు రైతు రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 34,886 మంది రైతులకు రూ 269.6 కోట్ల రూపాయలు విడుదలయ్యాయన్నారు. రుణమాఫీ పై రైతుల ఆందోళనలు నివృత్తి చేయాలని ,వారి సమస్యల పరిష్కారానికి అవగాహన కల్పించాలనీ సూచించారు. రుణమాఫీ పూర్తి అయిన రైతులు లబ్దిదారులతో సానుకూల దృక్పథం వచ్చేలా సమావేశాలు ఏర్పాటు చేయాలని గతంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ చేసిందనే విషయాన్ని ప్రజల్లో తెలియజేయాలని సూచించారు. రైతులు ఎలాంటి పిర్యాదులు తెచ్చిన వ్యవసాయ అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు రుణమాఫీ విషయంలో బ్యాంక్ అధికారులతో ఇబ్బందులు తలెత్తితే అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు సహాయకంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల పై ప్రతి రైతు వేదిక ఆధారంగా వ్యవసాయ , ఉద్యాన వన , సేరికల్చర్ అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన 209 జీవో ను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ కాలువల నిర్మాణం పూర్తి కావడానికి 431.50 కోట్లు విడుదల చేసిందనే అంశాన్ని గ్రామాల్లో రైతుల దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు. వచ్చే సీజన్ లోపు గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల ద్వారా నీళ్ళు అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.రుణమాఫీ కానీ రైతులు ముఖ్యమంగా 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న వారు ,2023 డిసెంబర్ 9 తరువాత తీసుకున్న వారికి వర్తించదన్నారు. దీనిని గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. 2 లక్షల పైన రుణం ఉన్న వారే అధికంగా ఉన్నారని వారి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై త్వరలోనే నియమ నిబంధనలు రానున్నాయన్నారు. ప్రతి మహిళా మహిళా సంఘాల్లో భాగస్వామ్యం ఉండాలని కోరారు.త్వరలోనే వారితో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మాది వ్యవసాయ కుటుంబం అని రైతులకు ఏ ఇబ్బందులూ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. రేషన్ కార్డులు లేకుండా రుణమాఫీ కానీ వారి సమస్యలు అధికంగా వస్తున్నాయని అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు.సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అధికారులతో పోన్ సంభాషణ లో మాట్లాడారు. రుణమాఫీ కి సంబంధించి వస్తున్న సమస్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రైతు రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య వస్తె ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

సమావేశం అనంతరం వ్యవసాయ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ సత్కరించారు.సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బోలిషెట్టి శివయ్య , ఏవోలు, ఏఈవోలు ,హార్టికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిలనే పూజిద్దాం

**సీఎం శాంతి కుమారి**



**హైదరాబాద్ ఆగష్టు 21**
వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను %ఖ్రూజదీ% చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సచివాలయంలో ఆవిష్కరించారు, అటవిశాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, TSPCB మెంబర్ కార్యదర్శి రవి, చిఫ్ ఇంజనీర్ రఘు, తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసేన విగ్రహాల వలన పర్యావరణానికి ప్రమాదం ఉందని, వీటి స్థానంలో మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని సి.యస్ అన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలొ భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను GHMC పరిధి లో 1 లక్ష దానితో పాటు 32 జిల్లాలకు 64 వేలు అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు %ఖ్రూజదీ% నిర్వహించడం జరుగుతుందని సి.యస్ తెలిపారు, అవగాహన కార్యక్రమాలలో భాగాంగ రాష్ట్ర వ్యాప్తంగ పర్యావరణ గణేష్ పోస్టర్లను ప్రదర్శన ఆటోట్రాలీ ల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రింట్ మరియు ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు %ఖ్రూజదీ% సిద్దమౌతుంది మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలలో, కళాశాలల్లో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహాలు తయారిపై శిక్షణ.

GHMC పరిధి లో ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హెూర్డింగ్ లు నగర ప్రధాన కూడలిల వద్ద మట్టి గణపతుల పై పెద్ద ఎత్తున షార్ట్ ఫిలిం ఆడియో క్లిప్ ల ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, మట్టి గణేష్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతుంది.

## లిక్కర్ స్కామ్‌లో సీబీఐ కేసు విచారణ వాయిదా.



ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం విచారణ కొనసాగించింది. ఈ విచారణకు తీహార్ జైలు నుంచి బీఆరెస్ ఎమ్మెల్సీ కవితతో పాటు ఇతర నిందితులు వర్చువల్‌గా హాజరయ్యారు. కోర్టు తదుపరి విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది.మరోవైపు సుప్రీంకోర్టులో కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ఈనెల 27న విచారణ జరుగనుంది. ఈ కేసులో ఈడీ కౌంటర్ దాఖలు చేసేందుకు ఈ నెల 23వరకు న్యాయస్థానం సమయమిచ్చింది. లిక్కర్ కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేయగా, తీహార్ జైలులో ఏప్రిల్ 24న సీబీఐ అరెస్టు చేసింది. కవిత బెయిల్ ప్రయత్నాల్లో భాగంగా సుప్రీంకోర్టులో జరిగే విచారణ కీలకంగా మారింది.

## మహిళల్లో అభద్రత పోగొట్టేలా చర్యలు

**హైదరాబాద్ :**
దేశ వ్యాప్తంగా నెలకొని ఉన్న ఘటనల నేపథ్యంలో మహిళల్లో నెలకొని ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పిస్తామన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలయితేనే మహిళలపై దాడులు తగ్గుతాయని పేర్కొన్నారు. మహిళా భద్రతపై సచివాలయంలో బుధవారం నాడు మంత్రి సీతక్క ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, మహిళా సహకార అభివృద్ధి కార్పోరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోబారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమీషనర్ కాంతి వెస్లీ, ఉమేన్ సేఫ్టి డీజీ శిఖా గోయల్, ఐజీ రెమా రాజేశ్వరి, సీనియర్ మహిళా ఐఏఎస్ లు అనితా సుమంత రావు తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క..మహిళలపై దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నందున, వాటి కట్టడికి తమ ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని తెలిపారు. మద్యం, మత్తు పదార్థాల బానిసలపై నిఘ పెంచుతామని వెల్లడించారు. అయితే ప్రాణాలో పోసే డాక్టర్లపై ఆసుపత్రుల్లోనే దాడులు జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అన్ని ప్రభుత్వాలపై ఉందన్న మంత్రి...రాష్ట్రంలో డాక్టర్ల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రుల్లో, మెడికల్ కాలేజీల్లో షీ టీమ్స్ గస్తీ పెంచుతామని తెలిపారు. పబ్లిక్ ప్లేసుల్లో, ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామని, అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు నియమిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధించేలా చర్యలు చేపాడుతామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ మంచి ఫలితాలనిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. టీ సేఫ్ ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తే మహిళలు గమ్యస్థానాలు చేరే వరకు వారి భద్రతకు ప్రభుత్వమే భరోసా కల్పిస్తుందని తెలిపారు. టీ సేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని..ఈ యాప్ ను తమ రాష్ట్రాల్లో ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చినట్లు వెల్లడించారు. అయితే టీ సేఫ్ యాప్ కు మరింత ప్రచారం కల్పించేలా ఆర్టీసీ టికెట్ల వెనకాల, కూడళ్లలో పోస్టర్లు, హెూర్డింగ్ ల ద్వారా ప్రాచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆటోలు, క్యాబ్ ల్లో టీ సేఫ్ నెంబర్లతో కూడిన పోస్టర్లను తప్పని సరి చేస్తామన్నారు

# మీ భవిష్యత్తు మీ చేతిలోనే




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి యువత భవిష్యత్తులో అభ్యున్నతి సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి.డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యం డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిదిలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలను నిరహహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడు యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారని అరికట్టడానికి పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాల నిర్మూలణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీసుల అధ్వర్యంలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు దూరంగా వుండాలని, మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందని, డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యమని అన్నారు. మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తుకు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు, మత్తు పదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాల నుండి దూరం చేసేందుకు మనమందరం ప్రయత్నించాలని తెలిపారు.

# తక్షణమే వార్డు అభివృద్ధిపై దృష్టి సారించాలి..



లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాంతూప్రాన్

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ బుధవారం రోజున తన వార్డులోని పలు సమస్యల గురించి కమిషనర్ కు వినతి పత్రాన్ని అందచేసినారు. ముఖ్యంగా 11వ వార్డును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ ను పన్నులు వసూలు చేయుటకు చూపించే శ్రద్ధ అభివృద్ధిపై ఎందుకు చూపించడం లేదని గ్రమస్తులకి తెలుపాలని వార్డు ప్రజలకు తెలుపాలని హెచ్చరించారు. శానిటేషన్ ద్వారా పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులు ఇంతకుముందు చురుకుగా శానిటేషన్ కార్యక్రమాలు చేసేవారు కానీ నేడు దానికి విరుద్ధంగా ఒకరు లేక ఇద్దరితో సూచి శుభ్రత కార్యక్రమాలు చేయడం ద్వారా పలు వీధులలో ఎక్కడ చేత అక్కడే ఉండిపోవడం జరుగుతుందని చెత్త సేకరించే వాహనం ఇదివరకు ప్రతినిత్యం వచ్చేది ఇప్పుడు మూడు రోజులకు ఒక సారి రావడం జరుగుతుందనీ వార్డుల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకు పోతుందనీ. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడతారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ నిబాసిన్ పౌడర్ లాంటివి చల్లడం లేదని వీధి దీపాలు ఉన్న రాణి వాటిని సరి చేయడం లేదని కొత్తగా అవసరమైన ప్లేస్ లో ఏర్పాటు చేయాలని కోరినారు. గత ప్రభుత్వంలో వేసిన సీసీ రోడ్డుపైన మంజూరైనప్పటి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వర్షం కాలం కారణంగా జారీ పడుతున్నారని స్కూలుకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు పడరాని పాటుపడుతున్నారని వినతి ద్వారా వివరించారు. తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంట్రన్స్ లో గతంలో డివైడర్ పక్కన రోడ్డు పనులు జరిగినప్పుడు రోడ్డు గుంతల మయంగా మారితే కమిషనర్ దృష్టికి పట్టించుకోలేదని వెల్లడించారు. మరియు కౌన్సిలర్ సొంత నిధులు వెచ్చించి మట్టి ద్వారా రోల్లో మరమ్మతులు చేయడం జరిగిందని గత ప్రభుత్వంలో తూప్రాన్ రోడ్ నుంచి పడాలపల్లి వైపు మరలే వెంచర్ లో ఏర్పాటు చేసిన బటర్ఫ్లై లైట్లు వెలిగేటట్టు చేయవలసిందిగా కోరుచున్నాము. ఇదీ ఒక వార్డు సమస్యయే కాదు ఇటువైపుగా వెళ్లే గ్రామాలు వట్టూరు, నాగులపల్లి వెళ్లే ప్రయాణికులు సైతం ఉంటారు దీన్ని దృష్ట్యా తక్షణమే ఏర్పాటు చేసిన లైట్లు ఆన్ చేయవలసిందిగా కోరడం జరిగింది. గత ప్రభుత్వంలో మంజూరైన ఓపెన్ జిమ్ ను పడాలపల్లి గ్రామానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాం అలాగే చిన్నాచితగా సమస్యలు ఏమున్నా కమిషనర్ వెంటనే స్పందించి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పరచాలని విలీన గ్రామమైన 11వ వార్డు పడాలపల్లిన్ని అభివృద్ధి చేయాలని వార్డులోని ప్రజలు కౌన్సిలర్ ను కోరుతున్నాము అందులో భాగంగానే బుధవారం వినతిపత్రం కమిషనర్ కు ఇవ్వడం జరిగింది. అప్పటికి పట్టించుకోకపోతే రాబోయే వారం రోజుల్లో అవసరమైతే కలెక్టర్ వద్దకు వెళ్లినా మా సమస్యలు పరిష్కరించు కునేందుకు వార్డు సభ్యులను కలసికట్టుగా పోరాడుతమని విన్నపాని వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ఈ వినతి పత్రాన్ని నిర్లక్ష్య పరచి పడాలపల్లి విస్మరించినట్లయితే రాబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సిందిగా 11వ వార్డు కౌన్సిలర్, ప్రజలు వెల్లడించారు.


OFFICE OF THE TOOPRAN MUNICIPALITY
DIST. MEDAK
మున్సిపల్ కార్యాలయము, తూప్రాన్

From
Bondi Aruna Venkat Goud
11th Ward Councillor
Cell: 9000555338, 9440555011.

Bondi Aruna Venkat Goud
11th Ward Councillor
Toopran Municipality

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండమీద సాయన్న మరణం తీరని లోటు.



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బండమీది సాయిలు మరణం తీరని లోటు బొప్పాపురం గ్రామానికి చెందిన బండమీద సాయిలు నిన్నటి రోజు మరణించినారు ఈరోజు అంత్యక్రియలో పాల్గొనడం జరిగింది దుబ్బాక ప్రాంతంలో జరిగిన నక్సల్బరీ తొలితరం పోరాటాలలో తొలినాలలో ఈ ప్రాంతంలో జరిగినటువంటి పోరాటాలు సామాజిక భూస్వామ్యం వ్యతిరేక పోరాటాలు లో పాల్గొని ముందు వరుసలో నిలిచినటువంటి తొలితరం నాయకుడు బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసినటువంటి నాయకులు బండమీద సాయిల్ అతని మరణం బహుజన ఉద్యమాలకు తీరని లోటు బండమీది సాయిలు పోరాటాలు చాలామందికి ఆదర్శంగా నిలిచినవి సాయిలు మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని కుటుంబానికి తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము గజబింకారు బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బెల్లె బాల నరసయ్య ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎల్లం మాదిగ దుబ్బాక తదితరులు అంత్యక్రియలు లో పాల్గొన్నారు

# మానవసేవే మాధవసేవ.



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో:సిద్దిపేట పాత బస్టాండ్ వద్దఉన్న అనాథ మహిళను మహిళఅభివృద్ధి శిశు సంక్షేమ శాఖ- జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జెండర్ స్పెషలిస్టుగా పనిచేస్తున్న వి.లావణ్య వృద్ధురాలు బిక్షాటనచేస్తూ ఉండడం గుర్తించి ఆమెతో మాట్లాడి, కొడుకు బిడ్డలు ఎవరూ లేరని తెలిసి లార్డ్ హోమ్ లో చేర్పించడం జరిగింది.ఇలాంటి వాళ్లు కనబడితే మాకు తెలియజేయాలని అన్నారు. ఎవరైనా వృద్ధులు ఉన్నట్టయితే హెల్ప్ లైన్ నెంబర్ కి 14567,181,100,112, ఫోన్ చేయగలరని తెలిపారు



# పలు బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా నిలిచిన బిఆర్ఎస్ నాయకులుసోలిపేట సతీష్ రెడ్డి



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో:దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఇర్కోటి రామగౌడ్ కుటుంబాన్ని మరియు మంగలి స్వామి వాళ్ళ తల్లి చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని మరియు గజం బాలరాజవ్వ చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన లిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ సోలిపేట సతీష్ రెడ్డి వారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు...

# బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు పరశురాములు గౌడ్ ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్



వాస్తవతెలంగాణసిద్దిపేటభూంపల్లి అక్బర్ పేట మండలం చిట్టాపూర్ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు ఇరుకోటి పరశురాములు గౌడ్ తండ్రి రామ గౌడ్ మొన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఈరోజు వారిని పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# సదాశివపేట పట్టణం ప్రయాణ ప్రాంగణంలో స్టేజి మీద నిలబడని బస్సులు





# గంగపుత్రులను ఆదుకుంటాం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి లోని మహబూబ్ సాగర్ చెరువులో చేపల మృతితో జీవనోపాధి కోల్పోయిన గంగపుత్రులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మహబూబ్ సాగర్ చెరువు కలుషితంతో కావడంతో చేపలు మృత్యువాత పడడంతో చేపలు పట్టి గంగపుత్రులు నివేర పోయారు చాపలు మరణించడంతో వారికి ఏమి తోచడం లేదని మా బ్రతుకుతెరువు ఎట్లని గంగపుత్రులు జగ్గారెడ్డి గారికి విన్నవించుకున్నారు. సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువులో మృతి చెందిన చాపలను బుధవారం ఆయన పరిశీలించారు నష్టపరిహారం అంచనా రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. ఎన్నడు లేని విధంగా ఈసారి మహబూబ్ సాగర్ చెరువులో చేపలు చనిపోవడం మృతి చెందడం బాధాకరమని ఆయన తెలిపారు ఈ విషయాన్ని గోప్యంగా పరిశీలించి ఈ చాపలకు మృతికి కారణమైన వారిని త్వరలోనే కనుక్కుంటామని తెలిపారు. గంగపుత్రులకు నష్టం జరగకుండా చూసుకుంటానని ఆయన తెలిపారు.

# నిబంధనల ప్రకారమే పంచాయతీ నిధులు ఖర్చు

- –రాజకీయ కక్షతోనే ఆరోపణలు
- –సిజిఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు
- –ఆధారాలతో ఫిర్యాదు చేయండి ఏ శిక్షకైనా సిద్ధం
- –మీడియా సమావేశంలో అనంతారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల దీపా నరేందర్ వెల్లడి



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సిజిఆర్ ట్రస్ట్ పేరుతో అనంతరం గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నిధులు దుర్వినియోగం జరిగిందని వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ బుధవారం అనంతరం గ్రామంలోని హనుమాన్ మందిరం ఆవరణలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ చిమ్ముల దీపా నరేందర్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరించారు. 2019లో గ్రామంలో నీటి ఇబ్బంది చాలా ఉండేదని, 5 సంవత్సరాల క్రితం వేసిన బోర్ల గురించి ఇప్పుడు అడగటం ఏంటని అన్నారు. 5 సంవత్సరాల పాలనలో 60 బాడీ మీటింగులు పెడితే ఒక్కరూ కూడా అడగలేదు కానీ రాజకీయ లబ్ధి కోసం ఇప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు. మా పాలనలో సీసీ రోడ్లు,మురికి కాలువలు, క్రీడా ప్రాంగణం పల్లె ప్రకృతి వనాలు,గ్రామ అభివృద్ధి కోసం వార్డు సభ్యులతీర్మానాలతోనే పనులు చేయించామని తెలిపారు.సీజీర్ ట్రస్ట్ ద్వారా ఒక్క రూపాయి కూడా డ్రా చేయాలె. సరైన ఆధారాలు చూపిస్తే రాజకీయం నుండే తప్పుకుంటామని అన్నారు. గ్రామంలో సిఎస్ఆర్ నిధులతో చెరువుకు 8 లక్షలతో కంచె వేయించామని,మొక్కలు నాటి, వాటి రక్షణ కోసం ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేశాంబీసీ బందుపై వచ్చిన ఆరోపణల గురించి ఎంపీడీఓ,మండల అధికారులు,జిల్లా కలెక్టర్ బాద్యులు అని అన్నారు.పంచాయతీ నిధులు ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని తెలిపారు ఈ కార్యక్రమం గ్రామ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పిట్టల వాడలో తాగునీటి కోసం బిందెలతో నిరసన....



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ పిట్టల వాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు కాలనీ ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తుందని, కాలనీలో మంచినీరు సరిపడ రావడంలేదని, మంచి నీరు బోరు పాడవడంతో మూడు నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పక్క బోరు బావుల నుంచి నీరు తీసుకొస్తుంటే పక్క పొలం వారు వారి పొలంలోకి రాకుండా కంచే వేసుకున్నారని , తక్షణమే తమ కాలనీలో మొరిగినీటి సమస్య, తాగునీరు బోరుని వెంటనే పరిష్కరించాలని , అలాగే తమకు క్యాస్ట ఇన్కమ్, సర్టిఫికెట్ లేకపోవడంతో టెన్త్ వరకు చదువుకుంటున్నామని ఆపై చదువులు చదువుకోవాలంటే క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు ఉంటేనే జాయిన్ చేసుకుంటామని కాలేజీ వారు చెప్తుండడంతో ఎవరిని అడగాలో ఏం చేయాలో తెలియక చదువు మధ్యలో ఆపేసి కూలి పని చేసుకుంటున్నామని వాపోయారు, ఇప్పటికైనా గ్రామ పెద్దలు, గ్రామ ప్రత్యేక అధికారి స్పందించి కులం సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు, లేనిపక్షంలో తమ సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు

# 18 మంది మృతి కలచివేసింది: పవన్ కళ్యాణ్

అచ్యుతాపురం రియాక్టర్ పేలుడు ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 18 మంది మృతి తనను కలచివేసిందని అన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని పవన్ సూచించారు. మరోవైపు ఘటనపై అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని విభాగాల వైద్యులు అందుబాటులో ఉండి, క్షతగాత్రులకు వైద్యం అందించాలని ఆదేశించారు.



# వృద్ధాప్య ఉచిత హెల్త్ క్యాంప్

**-బౌరంపేట్ లో జాతీయ ఆయుష్మాన్ భారత్ ఆయుష్ మిషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా వృద్ధాప్య శిబిరం**



దుండిగల్,వాస్తవ తెలంగాణ న్యూస్:జాతీయ ఆయుష్మాన్ భారత్ ఆయుష్ మిషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా నిర్వహిస్తున్న బౌరంపేట్ హోమియోపతి వారి సహకారంతో కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి, డాక్టర్లు లలిత రాజమోహన్ తో కలిసి హెల్త్ క్యాంపు వృద్ధాప్య శిబిరం ప్రారంభించడం జరిగింది బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత క్యాంపు వృద్ధులలో సాధారణ అనారోగ్య సమస్యలు – నివారణ చర్యలు ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రులు మేడ్చల్ జిల్లా మొత్తం లో కేవలం నాలుగే ఉన్నాయి అందులో ఒక బౌరంపేట్ లో ఉండడం చాలా అదృష్టం వైద్యం ఎన్నో రకాలు కానీ కేవలం పెద్ద పెద్ద దవాఖానలు మాత్రమే వెళ్తారు కానీ అంతే స్థాయి మల్టిస్పెషలిటీ హాస్పిటల్ లెవల్ సేవలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది ఇంతకు ముందు బౌరంపేట్ సెంటర్ లో పూర్తిస్థాయి లో డాక్టర్ అందుబాటులో లేకుండే ఇప్పుడు పూర్తిస్థాయి డాక్టర్ రావడం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అన్ని రకాల వ్యాధులు బీపీ,షుగర్,మోకాలి నొప్పులు, నరాల బలహీనత,కంటి, వినికిడి, శ్వాసకోశ, జననేంద్రియ, జీర్ణశాయ,కిడ్నీ స్టోన్స్, కొత్తగా వస్తున్న మంకీ ఫాక్స్ ఇలా అన్ని వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని మనవిస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా శ్రీవల్లి ఫార్మసిస్ట్ సంజీవరావు మందుల గురించి వివరించారు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పోలీస్ లక్ష్మారెడ్డి,రాంరెడ్డి, ఆకుల ఈశ్వరయ్య,ఆనందరెడ్డి,భరత్ రెడ్డి అంగన్వాడీ టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ హయాంలో నిధుల దుర్వినియోగంమాజీ సర్పంచ్ ఇప్ప భూపతి రెడ్డి

**-విచారణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్**



గుమ్మడిదల(ఆనంతారం):వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల మండలం అనంతారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి పంచాయతీ నిధులకు ట్రస్ట్ నిధులని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ సర్పంచ్ ఇప్ప భూపతి రెడ్డి పత్రికా ముఖంగా విమర్శలు చేశారు. గ్రామంలో బీసీ బందు వారికి అనుకూలంగా ఉన్న వారికే కేటాయించి మిగిలిన వారికి అన్యాయం చేశారాని అన్నారు.దేవదాయ శాఖ నిధులు ప్రక్కదారి పట్టాయని వాటి లెక్క కూడా తేల్చాలని, డంప్ యార్డ్ వరకు ఉన్న రోడ్డు మా హయాంలో జరిగితే మేమే వేయించామని ప్రజలకు చెప్పి,ఆ రోడ్డుకు కూడా ఎంబి రికార్డులు చేసుకుని పంచాయతీ నిధులనుండి తీసుకున్నారని విమర్శించారు. సర్వేనెంబర్ 55,56,57,154లో భూములను కబ్జా చేశారాని వాటిపై ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు .గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసినట్టు మా దగ్గర సరైన ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్ప శేఖర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, దయాకర్ రెడ్డి, పి ప్రభాకర్, గోస్కొండ కిష్టారెడ్డి, ఇప్ప రాంరెడ్డి, పంగ వీరారెడ్డి, జి బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# మానవసేవే మాధవసేవ.



సిద్దిపేట జిల్లా బ్యూరో:సిద్దిపేట పాత బస్టాండ్ వద్దఉన్న అనాథ మహిళను మహిళఅభివృద్ధి శిశు సంక్షేమ శాఖ- జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జెండర్ స్పెషలిస్టుగా పనిచేస్తున్న వి.లావణ్య వృద్ధురాలు బిక్షాటనచేస్తూ ఉండడం గుర్తించి ఆమెతో మాట్లాడి, కొడుకు బిడ్డలు ఎవరూ లేరని తెలిసి లార్డ్ హోమ్ లో చేర్పించడం జరిగింది.ఇలాంటి వాళ్లు కనబడితే మాకు తెలియజేయాలని అన్నారు. ఎవరైనా వృద్ధులు ఉన్నట్టయితే హెల్ప్ లైన్ నెంబర్ కి 14567,181,100,112, ఫోన్ చేయగలరని తెలిపారు



## పలు బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా నిలిచిన బిఆర్ఎస్ నాయకులుసోలిపేట సతీష్ రెడ్డి



సిద్దిపేట జిల్లా బ్యూరో:దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భుంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఇర్కోటి రామగౌడ్ కుటుంబాన్ని మరియు మంగలి స్వామి వాళ్ళ తల్లి చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని మరియు గజం బాలరాజవ్వ చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన లిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ సోలిపేట సతీష్ రెడ్డి వారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు...

## బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు పరశురాములు గౌడ్ ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్



సిద్దిపేటభూంపల్లి అక్బర్ పేట మండలం చిట్టాపూర్ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు ఇరుకోటి పరశురాములు గౌడ్ తండ్రి రామ గౌడ్ మొన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఈరోజు వారిని పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## సదాశివపేట పట్టణం ప్రయాణ ప్రాంగణంలో స్టేజి మీద నిలబడని బస్సులు





# గంగపుత్రులను ఆదుకుంటాం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.



ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి లోని మహబూబ్ సాగర్ చెరువులో చేపల మృతితో జీవనోపాధి కోల్పోయిన గంగపుత్రులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మహబూబ్ సాగర్ చెరువు కలుషితంతో కావడంతో చేపలు మృత్యువాత పడడంతో చేపలు పట్టి గంగపుత్రులు నివేర పోయారు చాపలు మరణించడంతో వారికి ఏమి తోచడం లేదని మా బ్రతుకుతెరువు ఎట్లని గంగపుత్రులు జగ్గారెడ్డి గారికి విన్నవించుకున్నారు. సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువులో మృతి చెందిన చాపలను బుధవారం ఆయన పరిశీలించారు నష్టపరిహారం అంచనా రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. ఎన్నడు లేని విధంగా ఈసారి మహబూబ్ సాగర్ చెరువులో చేపలు చనిపోవడం మృతి చెందడం బాధాకరమని ఆయన తెలిపారు ఈ విషయాన్ని గోప్యంగా పరిశీలించి ఈ చాపలకు మృతికి కారణమైన వారిని త్వరలోనే కనుక్కుంటామని తెలిపారు. గంగపుత్రులకు నష్టం జరగకుండా చూసుకుంటానని ఆయన తెలిపారు.

## నిబంధనల ప్రకారమే పంచాయతీ నిధులు ఖర్చు

**-రాజకీయ కక్షతోనే ఆరోపణలు**
**-సిజిఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు**
**-ఆధారాలతో ఫిర్యాదు చేయండి ఏ శిక్షకైనా సిద్ధం**
**-మీడియా సమావేశంలో అనంతారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల దీపా నరేందర్ వెల్లడి**



గుమ్మడిదల సిజిఆర్ ట్రస్ట్ పేరుతో అనంతరం గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నిధులు దుర్వినియోగం జరిగిందని వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ బుధవారం అనంతరం గ్రామంలోని హనుమాన్ మందిరం ఆవరణలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ చిమ్ముల దీపా నరేందర్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరించారు. 2019లో గ్రామంలో నీటి ఇబ్బంది చాలా ఉండేదని, 5 సంవత్సరాల క్రితం వేసిన బోర్ల గురించి ఇప్పుడు అడగటం ఏంటని అన్నారు. 5 సంవత్సరాల పాలనలో 60 బాడీ మీటింగులు పెడితే ఒక్కరూ కూడా అడగలేదు కానీ రాజకీయ లబ్ధి కోసం ఇప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు. మా పాలనలో సీసీ రోడ్లు,మురికి కాలువలు, క్రీడా ప్రాంగణం పల్లె ప్రకృతి వనాలు,గ్రామ అభివృద్ధి కోసం వార్డు సభ్యులతీర్మానాలతోనే పనులు చేయించామని తెలిపారు.సీజీర్ ట్రస్ట్ ద్వారా ఒక్క రూపాయి కూడా డ్రా చేయాలె. సరైన ఆధారాలు చూపిస్తే రాజకీయం నుండే తప్పుకుంటామని అన్నారు. గ్రామంలో సిఎస్ఆర్ నిధులతో చెరువుకు 8 లక్షలతో కంచె వేయించామని,మొక్కలు నాటి, వాటి రక్షణ కోసం ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేశాంబీసీ బందుపై వచ్చిన ఆరోపణల గురించి ఎంపీడీఓ,మండల అధికారులు,జిల్లా కలెక్టర్ బాధ్యులు అని అన్నారు.పంచాయతీ నిధులు ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని తెలిపారు ఈ కార్యక్రమం గ్రామ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పిట్టల వాడలో తాగునీటి కోసం బిందెలతో నిరసన....



మనోహరాబాద్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ పిట్టల వాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శుభ్రం చేయకపోవడంతో మురికి నీరు కాలనీ ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తుందని, కాలనీలో మంచినీరు సరిపడ రావడంలేదని, మంచి నీరు బోరు పాడవడంతో మూడు నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పక్క బోరు బావుల నుంచి నీరు తీసుకొస్తుంటే పక్క పొలం వారు వారి పొలంలోకి రాకుండా కంచే వేసుకున్నారని , తక్షణమే తమ కాలనీలో మొరిగినీటి సమస్య, తాగునీరు బోరుని వెంటనే పరిష్కరించాలని , అలాగే తమకు క్యాస్టు ఇన్కమ్, సర్టిఫికెట్ లేకపోవడంతో టెన్త్ వరకు చదువుకుంటున్నామని ఆపై చదువులు చదువుకోవాలంటే క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు ఉంటేనే జాయిన్ చేసుకుంటామని కాలేజీ వారు చెప్తుండడంతో ఎవరిని అడగాలో ఏం చేయాలో తెలియక చదువు మధ్యలో ఆపేసి కూలి పని చేసుకుంటున్నామని వాపోయారు, ఇప్పటికైనా గ్రామ పెద్దలు, గ్రామ ప్రత్యేక అధికారి స్పందించి కులం సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు, లేనిపక్షంలో తమ సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు

# బాలింతలు ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి

బిడ్డ పుట్టిన తర్వాత బాలింతలు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. అందులో పాలు, పెరుగు ఉండాలి. సిజేరియన్ చేస్తే, తల్లి 7వ రోజు నుండి డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సమయానికి తీసుకోవాలి. ఆహారం మానకూడదు. కడుపులో గ్యాస్‌ను ఆహారాన్ని తినకూడదు. క్యాబేజీ, క్యాలీఫ్లవర్, సోయాబీన్స్, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి.

